


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

బుధవారం,
మార్చి 19, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం



## ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
## దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
## ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు

మిగతా 2లో





# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

## వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు
## త్వరలో వాట్సాప్ ద్వారా టిటిడి సేవలు
## నెలఖారుకు 300 సేవలు అందించాలన్న లక్ష్యం
## విజిబుల్ గవర్నెన్స్.. ఇన్విజిబుల్ గవర్నమెంట్
## వాట్సాప్ గవర్నెన్స్‌పై చర్చలో మంత్రి లోకేశ్

అమరావతి: పాదయాత్రతో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల్నిపూర్తిగా అర్ధం చేసుకున్నానని ఎపి మంత్రి నారా లోకేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పౌరసేవలను ఈ సేవగా మార్చి..ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని అన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే.. చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదని, అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని నిర్ణయించామని చెప్పారు. సులువుగా సర్టిఫికేట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్స్ తెచ్చామని, 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా

మిగతా 2లో



# థర్డ్ డిగ్రీ ప్రయోగించారా?

## పోసానికి న్యాయమూర్తి ప్రశ్న

గుంటూరు: థర్డ్ డిగ్రీ ప్రయోగించారా అంటూ సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని గుంటూరు కోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు..సీఐడీ విచారణపై పోసానిని గుంటూరు కోర్టు జడ్జి ప్రశ్నించారు.. విచారణ సక్రమంగా జరిగిందా? థర్డ్ డిగ్రీ వాడారా? అని ప్రశ్నించగా.. జడ్జి ప్రశ్నలకు సమాధానమిచ్చిన పోసాని.. థర్డ్ డిగ్రీ ఉపయోగించలేదు, లాయర్ల

మిగతా 2లో



# నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి



## అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14

మిగతా 2లో



# కేఆర్‌ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

## ఎపి, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ
## రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు

న్యూఢిల్లీ: కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని

మిగతా 2లో

# తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

## రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు
## బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి


2 లో





# ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

## చరిత్ర తెలుసుకోవడంతో ఔరంగజేబుపై ఆక్రోశం
## మహారాష్ట్ర అల్లర్లపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్



# పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు

## వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కేసు
## సుప్రీం ధర్మాసనం ముందుకు విచారణ
## సంసిద్ధత వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
## తదుపరి విచారణ జూలై 28కి వాయిదా

# కుంభమేళా విజయవంతం సరే.. తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ


## ప్రధాని మోడీపై విపక్షనేత రాహుల్ విసుర్లు

న్యూఢిల్లీ: మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ

మిగతా 2లో







# విజయసాయిరెడ్డికి మరో షాక్

## 25న హాజు కావాలని సిఐడి నోటీసులు

విజయవాడ: మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మరోసారి షాక్ తగిలినట్టు అయ్యింది.. మరోమారు విజయసాయి రెడ్డికి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు .. ఈ నెల 25వ తేదీన విచారణకు హాజరు కావాలని సాయిరెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ నెల 10వ తేదీన మాజీ రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డికి మంగళగిరి సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేయగా.. మార్చి 12వ తేదీన అంటే.. ఈ నెల 12న సీఐడీ విచారణకు హాజరయ్యారు. కాకినాడ పోర్టు వాటాల బదిలీ కేసులో విజయ సాయిరెడ్డిపై కేసు నమోదు చేశారు.. అయితే, కాకినాడ పోర్టు వాటాలను అక్రమంగా బదిలీ చేయించుకున్నారని విజయసాయిరెడ్డిపై కేవీ రావు ఫిర్యాదు చేసిన విషయం విదితమే.. పోర్టు వాటాల అక్రమ బదిలీపై సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డితో పాటు- విజయ సాయిరెడ్డిపై మంగళగిరి సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, కాకినాడ సీ పోర్టు షేర్ల వ్యవహారంలో మరోసారి విజయసాయి రెడ్డికి నోటీ-సులు జారీ చేసింది సీఐడీ..

మిగతా 2లో

# తెలంగాణ బడ్జెట్.. 3.05 లక్షల కోట్లు!

ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. శాసనమండలిలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెడతారని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి.



**గ్యారంటీలకు తోడుగా!**

తాజా బడ్జెట్‌లో ఎప్పటిలాగే వ్యవసాయం, వైద్యం, సాగునీరు, విద్య, గ్రామీణాభివృద్ధి శాఖల పద్దులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఆరు గ్యారంటీల అమలుతోపాటు అభివృద్ధి, సంక్షేమం సమన్వయంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ ప్రతిపాదనలు ఉంటాయని పేర్కొంటున్నాయి. ఆరు గ్యారంటీల్లో ఒకటైన సామాజిక పింఛన్ల పెంపు ద్వారా ఏటా రూ.3,500 కోట్ల మేర అదనపు భారం పడుతుందని, ఈ మేరకు పింఛన్ల బడ్జెట్ పెంచుతారని సమాచారం. ఇక సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.5వేల కోట్లు, రాజీవ్ యువ వికాసం కోసం రూ.6వేల కోట్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకానికి రూ.5వేల కోట్ల వరకు కొత్తగా ప్రతిపాదించే అవకాశాలు ఉన్నాయి. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల కొనసాగింపునకు అవసరమైన మేర నిధులు కేటాయించనున్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద జనాభా ప్రాతిపదికన మొత్తం బడ్జెట్‌లో 18శాతం మేర ప్రతిపాదిస్తారని సమాచారం. రైతు భరోసాకు రూ.18వేల కోట్లు, పంటల బీమా ప్రీమియం కోసం రూ. 5 వేల కోట్లను ప్రతిపాదించే అవకాశం ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ, మూసీ పునరుజ్జీవం, మెట్రో విస్తరణ పథకాలకు సంబంధించి రాష్ట్రం భరించాల్సిన మొత్తాన్ని కూడా బడ్జెట్లో చూపించనున్నారు. గతంలో చేసిన అప్పులు తీర్చేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 36వేల కోట్ల వరకు ప్రతిపాదించగా.. ఈసారి దీన్ని రూ.65 వేల కోట్లవరకు ప్రతిపాదించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**రుణాలు, కేంద్ర నిధులపై ఆశలు!**

బడ్జెట్ రాబడుల్లో భాగంగా రుణ సమీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ చేయనుంది. రూ.17 లక్షల కోట్ల వరకు జీఎస్‌డీపీ నమోదవుతుందనే అంచనాలు, తీరుతున్న గత అప్పుల ప్రాతిపదికన రూ.65 వేల కోట్ల వరకు కొత్తగా రుణాలు ప్రతిపాదించే అవకాశముంది. కేంద్ర పన్నుల్లో వాటా కింద రూ.29వేల కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.20వేల కోట్ల వరకు వస్తాయని ప్రభుత్వం చూపెట్టనుంది. సొంత పన్ను రాబడుల పద్దును రూ.1.50లక్షల కోట్లకు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1.38లక్షల కోట్ల వరకు పన్ను రాబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసుకోగా.. జనవరి నాటికి రూ.1.12 లక్షల కోట్ల వరకు వచ్చాయి. చివరి రెండు నెలల్లో మరో రూ.25 వేల కోట్ల వరకు సమకూరే చాన్స్ ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ పన్ను రాబడులు పెరుగుతాయనే అంచనాలతో.. ఈ పద్దును రూ.1.50 లక్షల కోట్లుగా చూపెట్టవచ్చని అంచనా. పన్ను రాబడులకు సంబంధించి.. స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్ శాఖలకు ఈసారి భారీ టార్గెట్ ఇచ్చే అవకాశాలున్నాయనే చర్చ ఆర్థిక శాఖ వర్గాల్లో జరుగుతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయం మరో రూ.5 వేల కోట్లు అదనంగా వస్తుందని.. భూముల విలువల సవరణ వంటి కార్యక్రమాల ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ పద్దు రూ.20 వేల కోట్లు దాటవచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి. భూముల అమ్మకాల ద్వారా పన్నేతర ఆదాయాన్ని కూడా భారీగా చూపెట్టవచ్చని సమాచారం.

**రూ.లక్ష కోట్ల నుంచి మూడు లక్షల కోట్ల దాకా..!**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఇప్పటివరకు 12 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో 2014-15 సంవత్సరానికి గాను 10 నెలల కాలానికి బడ్జెట్ పెట్టగా.. 2024-25లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్‌తో పాటు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 2014-15లో నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ రాష్ట్ర తొలి బడ్జెట్‌ను రూ.లక్ష కోట్లతో ప్రవేశపెట్టారు. తర్వాతి నాలుగేళ్లలో బడ్జెట్ పరిమాణం రూ.1.75 లక్షల కోట్ల వరకు చేరింది. 2019-20లో కరోనా ప్రభావంతో బడ్జెట్‌ను తగ్గించి రూ.1.46లక్షల కోట్లుగా ప్రతిపాదించారు. తర్వాతి రెండేళ్లలోనే ఏకంగా రూ.85 వేల కోట్ల మేర బడ్జెట్ పెరిగి రూ.2.30లక్షల కోట్లకు చేరింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రూ.2.90లక్షల కోట్లుగా ఉన్న బడ్జెట్ 2024%-%25లో రూ.2.91లక్షల కోట్లుగా ప్రతిపాదించారు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ (2024%-%25) బడ్జెట్‌లో అంచనా వ్యయాన్ని రూ. 2.75 లక్షల కోట్లుగానే ప్రతిపాదించడం గమనార్హం.

# సీఎస్‌గా రామకృష్ణారావు!

## ప్రయత్నాల్లో శశాంక్‌గోయల్, జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్ కూడా..

హైదరాబాద్: తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావును ప్రభుత్వం ఖరారు చేసినట్టు సమాచారం. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఏప్రిల్ చివరలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆమె స్థానంలో రామకృష్ణారావు సీఎస్‌గా బాధ్యతలు చేపడతారని ప్రభుత్వ వర్గాల కథనం. ఇంకా నెలరోజులకు పైగా సమయమున్న నేపథ్యంలో మరో ముగ్గురు ప్రత్యేక ప్రధానకార్యదర్శులు కూడా సీఎస్ పోస్టు కోసం ప్రయత్నాలు కొనసాగిస్తుండడం గమనార్హం. రామకృష్ణారావు కాకుండా సీఎస్ కోసం పోటీ పడుతున్న వారిలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం డైరెక్టర్ జనరల్ శశాంక్‌గోయల్(1990బ్యాచ్), 1992 బ్యాచ్ ఐఏఎస్‌లలో పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ ఉన్నారు. వీరి బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖల కార్యదర్శిగా ఉన్నారు. ఆయన రాష్ట్ర సర్వీసులోకి రావడానికి అయిష్టత వ్యక్తం చేసినట్టు సమాచారం. ప్రకృతి విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న అర్వింద్‌కుమార్ కూడా రామకృష్ణారావు బ్యాచ్‌కు చెందినవారే. అయితే ఆయన ఫార్ములా ఈ -రేసు కేసుల్లో ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. అదీకాక ఓఆర్ఆర్ టోల్ వసూళ్లను ప్రైవేట్ సంస్థకు అప్పగించిన అంశంలో ప్రతిపక్ష నాయకుడిగా రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడు ఆరోపణలు చేస్తే.. ఆ సమయంలో రేవంతరెడ్డిపై వ్యక్తిగతంగా పరువునష్టం దావా వేశారు. రేవంత్‌రెడ్డి సీఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత అర్వింద్‌కుమార్‌ను పురపాలక శాఖ నుంచి అప్రాధాన్యమైన ప్రకృత్తి విపత్తుల నిర్వహణ శాఖకు బదిలీ చేశారు. శాంతికుమారి ఉద్యోగ విరమణ తర్వాత ఒకవేళ రామకృష్ణారావు సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించినా, నాలుగు నెలలపాటు మాత్రమే ఆ పదవిలో కొనసాగుతారు. ఒకవేళ ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగింపు ఇచ్చే పక్షంలో నవంబర్ చివరి వరకు సీఎస్‌గా కొనసాగే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతికుమారిని తప్పించి.. రామకృష్ణారావుకు సీఎస్ బాధ్యతలు అప్పగిస్తారని భావించినా, సీఎం రేవంత్‌రెడ్డి ఎలాంటి మార్పు చేయకుండానే ఆమెను కొనసాగిస్తూ వచ్చారు. వచ్చే ఏప్రిల్‌లో ఆమె పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు(1991 బ్యాచ్)ను నియమించాలని నిర్ణయించినట్టు తెలిసింది. వాస్తవానికి రామకృష్ణారావు కంటే ఒక సంవత్సరం సీనియర్ 1990 బ్యాచ్ ఐఏఎస్ అధికారి శశాంక్‌గోయల్ వచ్చే సంవత్సురం సెప్టెంబర్‌లో ఉద్యోగ విరమణ చేస్తారు. కాగా జయేశ్‌రంజన్ ఉత్తరాదికి చెందిన ఓ ప్రముఖునితో సీఎస్ పదవి కోసం యత్నిస్తున్నట్టు తెలియడంతో... ఓ ఉన్నతాధికారి ఇటీవల జయేశ్‌రంజన్‌కు వ్యతిరేకంగా విజిలెన్స్ నివేదికను బయట పెట్టినట్లు సచివాలయంలో ప్రచారం జరుగుతోంది. శశాంక్‌గోయల్ 2026 సెప్టెంబర్‌లో, అర్వింద్‌కుమార్ 2026 అక్టోబర్‌లో, జయేశ్‌రంజన్ 2027 సెప్టెంబర్‌లో, వికాస్‌రాజ్ 2028 మార్చిలో, అదే సంజయ్ జాజు 2029 ఫిబ్రవరిలో ఉద్యోగ విరమణ చేస్తారు.



## ఎమ్మెల్సీ కవితకు అభినందనలు తెలిపిన కాప్రా నేతలు

కాప్రా,వార్త మిర్రర్,మార్చి 18:శాసనమండలిలో బీసీ బిల్లు పాసైన సందర్భంగా ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా శాసనమండలిలో బిఆర్ఎస్ నాయకులు కలిసి పూల బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాప్రా కు చెందిన కరిపే ప్రవీణ్ వంజరి,బొల్లం శివకుమార్, పెద్దాపురం కుమారస్వామి,విజయేంద్ర,యుపిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ ఆన్ లైన్ నిరుపేదలకు వరం

### గత బి ఆర్ ఎస్ పాలనలో చెక్కులకు చేతులు తడపాల్సిందే.

### ఒకేరోజు 40మంది రోగుల కుటుంబాలకు చెక్కులు అందించిన కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 18... సీఎంఆర్ఎఫ్ తో రోగుల కుటుంబాల్లో చిరుదీపాలు సీఎం రేవంత్ రెడ్డి వెలిగిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మంగళవారం తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ 40 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రోగులు ఆస్పత్రుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తుక్కుగూడ తన కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని పెట్టి పార్టీలకు అతీతంగా నిరంతరం సీఎంఆర్ఎఫ్ పని చేయిస్తున్నట్లు తెలిపారు. రంగారెడ్డి ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులతో మహేశ్వరం నియోజకవర్గంలో వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపటం నా అదృష్టమన్నారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.1000 కోట్లకుపైగా నిధుల కేటాయించి వేలాది కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆశాజ్యోతి అయిందని ఆన్ లైన్ చేయటంతో డబ్బులు నేరుగా బాధితుల కుటుంబాలకే దళారులు లేకుండా అందుతున్నాయని కిచ్చెన్నగారు చెప్పారు.ఈ చెక్కుల పంపిణీలో రోగుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## థాంక్యూ సీఎం గారు... బీసీ బిల్లు చారిత్రాత్మకం

### సీఎంను సన్మానించిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : విద్య ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును తీసుకువచ్చి అసెంబ్లీలో ఆమోదింపజేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల తరపున బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ నేతృత్వంలో ముఖ్య నాయకులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా అసెంబ్లీలో బీసీ సంఘాలు,ప్రజా సంఘాలతో అసెబ్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి విచ్చేసిన ముఖ్యమంత్రిని శాలువాలతో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణనను చట్టబద్ధం చేయడం బీసీ రాజ్యాధికార సాధనకు తొలిమెట్టు అని దాసు సురేష్ పేర్కొన్నారు. అసెంబ్లీ లో ఆమోదం పొందిన బీసీ బిల్లును '9 'వ షెడ్యూల్లో చేర్చటానికి అవసరం అయిన రాజ్యాంగ సవరణను సాధించటానికి త్వరలోనే బీసీరాజ్యాధికార సమితి క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన యువ నాయకత్వ కమిటీలను కలుపుకొని ఢిల్లీలో భారీ బహిరంగ ధర్నాను నిర్వహించనున్నామని తెలిపారు. జల్లికట్టు వివాదంపై తమిళనాడులో పార్టీలకు అతీతంగా సంఘాలు, సమాజం ఉద్యమించిన విధంగా బీసీల రిజర్వేషన్ల పెంపును ఆకాంక్షించే ప్రతి రాజకీయ పార్టీ ఇందుకు అనుగుణంగా వ్యవహరించే విధంగా తమ వ్యూహాలను ముందుకు తీసుకువెళ్తామన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకు అడ్డుపడే పార్టీలను వ్యక్తులను బీసీ ద్రోహులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బండారు పద్మావతి, తాళ్ల భాగ్యలక్ష్మి గారు,అచ్చ నాగమణి, గుండి నగేష్, మారేపల్లి లక్ష్మణ్, గూడూరు తిరుపతి, ప్యారసోని దుర్గేష్, జ్యోతి, శారద, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ ఆన్ లైన్ నిరుపేదలకు వరం

### గత బిఆర్ఎస్ పాలనలో చెక్కులకు చేతులు తడపాల్సిందే

### ఒకేరోజు 40మంది రోగుల కుటుంబాలకు చెక్కులు అందించిన కెఎల్ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 18... సీఎంఆర్ఎఫ్ తో రోగుల కుటుంబాల్లో చిరుదీపాలు సీఎం రేవంత్ రెడ్డి వెలిగిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.మంగళవారం తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ 40 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రోగులు ఆస్పత్రుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తుక్కుగూడ తన కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని పెట్టి పార్టీలకు అతీతంగా నిరంతరం సీఎంఆర్ఎఫ్ పని చేయిస్తున్నట్లు తెలిపారు. రంగారెడ్డి ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులతో మహేశ్వరం నియోజకవర్గంలో వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపటం నా అదృష్టమన్నారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ. 1000 కోట్లకుపైగా నిధుల కేటాయించి వేలాది కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆశాజ్యోతి అయిందని ఆన్ లైన్ చేయటంతో డబ్బులు నేరుగా బాధితుల కుటుంబాలకే దళారులు లేకుండా అందుతున్నాయని కిచ్చెన్నగారు చెప్పారు.ఈ చెక్కుల పంపిణీలో రోగుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి మార్చి 18: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని రామన్ కాలనీ లోని నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా బాధిత కుటుంబానికి ప్రజా సేవా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. మంగళవారం బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ పట్టణ అధ్యక్షులు నందిపాట రాజు మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న మల్లేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ఇంటికే పరిమితమయ్యారు. స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం అందించారు.పట్టణానికి చెందిన చిన్నారి పూర్వన్ష్ వర్మ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు సహాయం చేసేందుకు ముందుకు రాగ బాధిత మల్లేష్ కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింద న్నారు. పట్టణానికి చెందిన ప్రతి ఒక్కరు పెళ్లి రోజులు, పుట్టిన రోజుల సందర్భంగా నిరుపేదలకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. దాతలు సేవ చేసేందుకు ముందుకు వచ్చి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ కి సమాచారం అందిస్తే మీ వంతుగా మేము పేద ప్రజలకు సెవెలండిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో. ఎం డీ జావిద్ పాషా,గోపాల్, ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.



## అటవి సంరక్షణ మనందరి భాధ్యత

మందమర్రి మార్చి 18: వార్త మిర్రర్ ప్రతినిధి : అటవీ ప్రాంతాల సంరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు అటవీ చట్టాలపై అవగాహన పెంచుకొని అడవులను సంరక్షించు కోవాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (అవడం) సీ రేపతిరెడ్డి అన్నారు. మండలంలోని పొన్నారం గ్రామంలో మంగళవారం మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలను పరిశీలించి ఉపాధి కూలీలకు అటవీ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 51 (A)(g) ప్రకారం అడవులను కాపాడుట, వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అడవులలో జరిగే అగ్ని ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. ప్రమాద వశాత్తు ఏదైనా అగ్ని ప్రమాదం సంభావిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (మామిడిగట్టు) కే రమేష్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నేటి ఆచార్య సద్భావన

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 18 : మానవుణ్ణి భగవంతునికి సన్నిహితునిగా చేయకుండా అజ్ఞానమనెడి గోడ అడ్డుగా ఉంటుంటే, ఈ గోడను పడగొట్టి ముందుకు వెళ్ళినవారు సహితం అహంకారమనెడి మరొక గోడచే వెనుకకు నెట్టివేయ బడుతున్నారు. భగవంతుడు నిజంగా ఉన్నాడు' అని గ్రహించడం ఎంత ముఖ్యమో ఆ భగవంతుడిని మనసులో నిలుపుకోవడం కూడా అంతే ముఖ్యం. కేవలము పుస్తకములను చదివినంత మాత్రమున భగవంతుని తత్వం అర్థమైపోదు!



**దానిని అనుభవించాలి!**

చదివిన దానిని, తెలుసుకున్న దానిని ఆచరిస్తేనే జ్ఞానం అనుభవంగా రూపాంతరం చెందుతుంది. నాకు అన్నీ తెలుసును, నేను అన్నీ చదివాను, నా కంటే గొప్పవారు లేరు.' ఇలా అనుకుంటే ఇంతకు మించి అజ్ఞానం మరొకటి ఉండదు. అజ్ఞానం ఉన్న చోట ఆధ్యాత్మికతకు చోటుండదనేది ఎంత సత్యమో, అహం ఉన్న చోట ఆత్మారాముడు నిలువలేడనేది కూడా అంతే సత్యం. దీనిని మనం గుర్తుంచుకోవాలి.

**- తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి**



# అసెంబ్లీలో ఉద్యమకారుల అంశాన్ని లేవనెత్తాలి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం

లితెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ కాప్రా,వార్త మిర్రర్,మార్చ్18: అసెంబ్లీలో ఉద్యమకారుల అంశాన్ని లేవనెత్తాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి వినతిపత్రం సమర్పించారు.ఫోరమ్ చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర మీడియా విభాగం ప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వారి నివాసంలో దొమ్మాట్టి కిరణ్ కుమార్, దాచారం శ్రీనివాసులు వినతిపత్రం సమర్పించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన అంశం తెలంగాణ ఉద్యమకారులకి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ మంజూరు చేస్తామని హామీలు ఇవ్వటం జరిగింది. కాని నేటి వరకు ప్రారంభించ లేదు.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారుల హామీల అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం నుండి అమలుకై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రకటించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేయాలని వారు కోరారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందిస్తూ కచ్చితంగా ఉద్యమకారులకు అండగా నిలుస్తానని,ఉద్యమకారుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్,మీడియా కోఆర్డినేటర్లు దొమ్మాటి కిరణ్ కుమార్,దాసారం శ్రీనివాస్,మీడియా విభాగం ప్రతినిధి కీర్తి శ్రీనివాస్,గ్రేటర్ హైదరాబాద్ కోఆర్డినేటర్ బొర్రా రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితుడికి ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్18:అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అందజేశారు.హాబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ కి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు దినేష్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి నీ బాధితుడికి అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎల్ ఓ సి నీ అందరూ వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్,పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, సోమి రెడ్డి,బి.వి.చారి. కైలాష్ పతి గౌడ్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీఎస్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి:ఎమ్మెల్యే

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్18:ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో గల ఎంపీపీఎస్ పాఠశాలల్లో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇవి నర్సింహ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం కలిశారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ ప్రగతినగర్, ఇంద్రనగర్ లలో గల ఎంపీపీఎస్ పాఠశాలలకు అదనపు తరగతి గదులు,ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ నర్సింహ రెడ్డిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని నర్సింహా రెడ్డి ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు.



# పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్18:మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఉన్నత విద్యను అభ్యసించి,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడంతో పాటు మీయొక్క భవిష్యత్తుకు బంగారు బాట వేసుకుంటారని ఆశిస్తూ పరీక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు జానకి కుమారి, శాంత భాయ్,అరుణ దేవి,మాధవి,దేవి,సరిత, కృష్ణమూర్తి,పద్మ,కవిత,అనిత పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మీ లక్ష్యం అన్నారు

## ఎంతమంది మహిళలు కోటీశ్వరులు అయ్యారో చెప్పాలి -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

రాష్ట్రంలో 64 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. వీరి సంఖ్యను కోటికి పెంచి వారందరినీ కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెద్దపెద్ద ప్రకటనలు చేసి .! మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలి.! కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు మహాలక్ష్మి పథకంలో ప్రతి నెల 2500/రూపాయలు ఇస్తామన్నారు ఇవ్వలేదు.! మహిళలకు 500/ కు వంటగ్యాస్ అన్నారు అందరికీ అందలేదు, ఇందిరమ్మ ఇండ్లు 5 లక్షలు ఇంకా అమలు కాలేదు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అరాకొర ప్రకటించారు. పూర్తిస్థాయిలో అందలేదు.! కల్యాణ లక్ష్మి తోపాటు తులం బంగారంతో ఇస్తామన్నారు, లక్ష రూపాయలు అందడం లేదు.! చేయుత వృద్ధులకు 4000/ అన్నారు ఇవ్వలేదు, వికలాంగులకు 6000/ అన్నారు ఇవ్వలేదు, రాజీవ్ భరోసా 10 లక్షల అన్నారు ఇవ్వలేదు, విద్యార్థినీలకు స్కూటీలు ప్రకటించారు. ఇంకా ఇవ్వలేదు,! ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసిన బతుకమ్మ చీరలు ఇవ్వలేదు, మహిళలకు గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు ఇవ్వలేదు, కెసిఆర్ కిట్లు అందించడం లేదు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ప్రజలకు ఇవ్వకుండా ప్రకటనలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఏం చేసిందో చెప్పాలన్నారు అన్నారు. 14 నెలల మీ పాలనలో ఎంతమంది మహిళలు కోటీశ్వరులు అయ్యారో లెక్క చెప్పాలని ప్రశ్నించారు, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



# అన్నపూర్ణ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన కార్పొరేటర్

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్,18: మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాల దృష్ట్యా డివిజన్ లోని అన్ని కాలనీల్లో ఉన్న వివిధ సమస్యలపై దృష్టి సారించి కాలనీవాసుల సౌకర్యార్థం ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటు ముందుకు వెళతామన్నారు.సహకరించిన విద్యుత్ అధికారులకు,అన్నపూర్ణ కాలనీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఏఈ నాగరాజు మాట్లాడుతూ కాలనీలో నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చూస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ గౌడ్,జివిస్ సంజయ్ నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ డి.ఎ.ప్రసాద్,యూసుఫ్ బాయ్,రాజమల్లు రాజలింగం, శంకర్ గౌడ్, ప్రేమసాగర్,సదానంద్,రిజ్వాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్,18:మాజీమంత్రి తుళ్ళ దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.సమైక్య ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద నియోజవర్గం అయిన మేడ్చల్ నియోజవర్గం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించి తొమ్మిది సంవత్సరాలు వివిధ మంత్రిత్వ శాఖలు బీసీ సంక్షేమం,ప్రొహిబిషన్,రెవిన్యూ, హోం,సినిమాటోగ్రఫీ శాఖల బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి తెలుగుదేశం పార్టీలో నెంబర్ 2 స్థానానికి ఎదిగి,రాజ్యసభ సభ్యునిగా ప్రజలకు ముఖ్యంగా పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి,పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న టి.దేవేందర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తుక్కుగూడ లోని వారి స్వగృహానికి కాప్రా సర్కిల్ పరిధి నుంచి వందలాది మంది అభిమానులు కార్యకర్తలు తరలి వెళ్లి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గడ్డమీది రాములు యాదవ్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి,ఉప్పల్ నియోజకవర్గం ఆడ్ హాక్ కమిటీ సభ్యుడు నీరుకొండ సతీష్ బాబు,రహీం,టీడీపీ సీనియర్ నాయకుడు బింగి భిక్షపతి గౌడ్,టీ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివానంద్ తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ కి ఘనంగా సన్మానం

కల్వకుర్తి మార్చ్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన భాజపా సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ రెండవ సారి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమించిన సందర్భంగా కల్వకుర్తి బిజెపి కార్యాలయంలో భాజపా నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 35 ఏళ్లుగా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్నందుకు పార్టీ గుర్తించి రెండవ సారి రాష్ట్ర కౌన్సిల్ లాంటి కీలక పదవి కట్టబెట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ నెంబర్ బృంగి వివేకానంద,కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్,నాయకులు శేఖర్ రెడ్డి, లక్ష్మీనరసింహ,అరవింద్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షం.

## - బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పరుశపాకుల శేఖర్



కల్వకుర్తి మార్చ్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- గత 10 సంవత్సరాల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం తొలగించిన కార్పొరేషన్లు మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తిరిగి ప్రారంభించడం అదే విధంగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పరిశపాకుల శేఖర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులని నిండా ముంచిందని,గొర్రెల పంపిణీ,దళిత బంధు,లాంటి స్కీముల పేరుతో ప్రజల్ని మోసం చేసి అన్ని స్కాములే చేసిందని,ఆయన అన్నారు.కానీకాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యువతకు భరోసా కల్పిస్తూ రాజీవ్ యువ వికాస్ అనే స్కీమును ముందుకు తీసుకవచ్చింది. ఈ పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షంగా ఉందని,ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీ నిరుద్యోగులు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే నేడు బీసీ బిల్లు

కల్వకుర్తి మార్చ్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడానికి ప్రధాన కారణం గత ఐదు దశాబ్దాల పార్లమెంటు సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే అని బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత తెలిపారు. ఈరోజు అసెంబ్లీలో బీసీ బిల్లు మీద చర్చ జరుగుతున్న సందర్భంగా గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మీదకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు పంచాయతీ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా బీసీలకు విద్యా, ఉద్యోగ ,ఉపాధి రంగాలలో కూడా రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ తరుణంలో చట్టరూపం దాల్చే వరకు ప్రభుత్వం నియమ నిబద్ధతతో కృషి చేయాలని కోరారు. అదే రకంగా బీసీ గురుకులాల బలోపేతం, బీసీ సంక్షేమ హాస్టల్లో బలోపేతం, కోసం రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయిస్తామన్నారు, రేపు బడ్జెట్లో ఆ రకమైన కేటాయింపులు ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నాణ్యమైన కోచింగ్ అందించి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని రాజు నేత తెలిపారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్లు, మెస్ బకాయిలకు రేపు బడ్జెట్లో నిధులు కేటాయించి విద్యార్థులను ఆదుకోవాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెరుకు మణికంఠ మరియు నాయకులు ప్రదీప్, అయోధ్య, బాలస్వామి, జగన్, సామ రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ నగర్ లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

## సీపీఎం ఆధ్వర్యంలో సర్వే

మిర్యాలగూడ, మార్చ్ 18:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ లో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చాలా మందికి సొంత ఇండ్లు లేవని, పెన్షన్ రావటం లేదని, రేషన్ కార్డులు కావాలని సర్వే దృష్టికి తెచ్చారు. కాలనీలో వ్యర్థ పదార్థాలు, చెత్త చెదారం పేర్కొనిపోయి పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దీనివల్ల దోమ ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్య ఫాలౌ అవుతున్నారని సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఇరుకైన ఇండ్లలో కాలం వెళ్లదీస్తూన్నారని వెంటనే పేదలకు సొంత ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వార్డులో ప్రతిరోజు మురికాలువలను శుభ్రం చేసి, చెత్త చెదారం లేకుండా పారిశుధ్యని మెరుగు పరచాలని కోరారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి నాయకులు మనుల అరుణ, గోవర్ధనా, శాఖ కార్యదర్శి ఏసు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాల్ టికెట్ ఇవ్వని ప్రైవేటు

## పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి - దబ్బటి శేఖర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 18

సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ మార్చి 21 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని , విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా తల్లిదండ్రులను ఫీజుల పేరుతో ఇబ్బంది పెట్టిన ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు ఎవరికి ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక అయోమయంలో ఉంటారు. మండల విద్యాశాఖ అధికారికి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు..



## విద్యార్థులు ఉన్నత శిఖరాలను ఆరోదించాలి

### కే టి ఎస్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి

దేవరకొండ మార్చి 18 వార్త మిర్రర్ ::ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థినీ, విద్యార్థులు సంసిద్ధం అయ్యి మంచి మార్కులతో పాటు ర్యాంకులు తెచ్చుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యాఖ్యలు తీసుకురావాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్,ప్రిన్సిపాల్, రాజ్ కుమార్ రెడ్డి,నవీన్ గౌడ్ లు అన్నారు, మంగళవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు హాల్ టికెట్స్ మరియు పరీక్ష ప్యాడ్స్ పెన్నులను అందించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉపాధ్యాయులు చెప్పిన పాఠంశాలను నెమరు వేసుకొని పరీక్షలో వచ్చే ప్రతి ప్రశ్నకు జవాబు రాయాలని వారు విద్యార్థులకు సూచించారు, పాఠశాలలో చెప్పిన ప్రతి పాఠంశాన్ని విద్యార్థులు ఇంటి దగ్గరికి వెళ్లి మరోసారి క్షుణంగా పరిశీలించినట్లు అయితే ర్యాంకులు రావడం పెద్ద సమస్య ఏమి కాదని ఆయన అన్నారు, కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ అలీ, జఖీరా బేగం,అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం

## నూతన కమిటీ సన్మానించిన..వివిధ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 18చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం,తూర్పాటి నరసింహ,వరకాల వెన్నెల రవి గౌడ్ ఘనంగా సన్మానించడం జరిగింది. శ్రీ దుర్గమ్మ దేవాలయ అధ్యక్షుడు తూర్పాటి శంకర్ ఆధ్వర్యం లో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.లో వివిధ రంగాల నాయకులు, సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు పల్లె శేఖర్ రెడ్డి పగిళ్ల మోహన్ రెడ్డి టంగుటూరి రాములు గౌడ్ రాఘవరెడ్డి దేవాలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని సన్మానించి అభినందించారు. అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపల్ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసోజు గోవర్ధన్ కాసోజు లింగాచారి కాసోజు నరసింహ చారి, హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు భీముడి మోహన్ రెడ్డి,తడక అమర్, కాసోజు మధు,పస్తం యాదయ్య, తూర్పాటి దశరథ, పస్తం బుజ్జమ్మ, రాంబాబు, కళ్లెం సత్తయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు..



## కలెక్టర్‌ను కలిసిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యవర్గం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 18

జగిత్యాల జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం, జిల్లా కలెక్టర్ మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అధ్యక్షులు సత్య ప్రసాద్ ఐఏఎస్ ని, అదనపు కలెక్టర్ మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఉపాధ్యక్షులు బి.ఎస్.లత ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ జిల్లా విద్యార్థుల్లో జాతీయ భావాలను, సామాజిక స్పృహను, సృజనాత్మకతను పెంపొందించేందుకు స్కౌట్ శిక్షణ దోహదపడుతుందని పేర్కొన్నారు. మన జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదగాలని, వారికి స్కౌట్స్ మరియు గైడ్స్ ద్వారా ప్రోత్సాహం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారత్ స్కౌట్స్ కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు, సెక్రటరీ కొలగాని మధుసూదన్, జాయింట్ సెక్రటరీ వుజగిరి జమున రాణి, ట్రైనింగ్ కమిషనర్ చంద నాగరాజు, కబ్స్ కమిషనర్ దొమ్మాటి వినోద్ గౌడ్, స్కౌట్ మాస్టర్స్ భూమారెడ్డి, చుక్క కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో అత్యుత్తమ మార్కులతో విద్యార్థులు విజయం సాధించాలి

### ఎంఇఒ బాలునాయక్



మిర్యాలగూడ మార్చి 18:-( వార్త మిర్రర్) విద్యార్థులు ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సలహాలతో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉన్నత లక్ష్యంతో చదవాలని అందరూ మంచి మార్కులతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావూరి బాలునాయక్ కోరారు. మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, 10 జీపీఏ వచ్చే విధంగా చదవాలని కోరారు. క్రమశిక్షణ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, ఉమామహేశ్వర్, సైదయ్య, శేఖర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, రాము, వెంకటరత్నం, విజయ, పుష్ప పాల్గొన్నారు.ఉత్తీర్ణత సాధించాలి ఎంఇఒ బాలునాయక్ మిర్యాలగూడ మార్చి 18:-( విద్యార్థులు ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సలహాలతో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉన్నత లక్ష్యంతో చదవాలని అందరూ మంచి మార్కులతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావూరి బాలునాయక్ కోరారు. మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, 10 జీపీఏ వచ్చే విధంగా చదవాలని కోరారు. క్రమశిక్షణ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, ఉమామహేశ్వర్, సైదయ్య, శేఖర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, రాము, వెంకటరత్నం, విజయ, పుష్ప పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నియోజకవర్గంలో సమస్యలను ప్రాధాన్యతగా గుర్తించి పరిష్కరించాలి

### సాగర్ ఎడమ కాల్వకు ఏప్రిల్ 15వరకు నీరందించాలి

### అసెంబ్లీలో గొంతేత్తిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ మార్చి 18:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలో జరగనున్న, జరిగే పనులకు నిధులు కేటాయించాలని, సమస్యల, అభివృద్ధిపై రాష్ట్ర శాసనసభలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం గళం విప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ ఈరోజు ఇక్కడ నిల్చునే ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు పేరు పేరున పాదాభివందనాలు తెలిపారు. నియోజకవర్గ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అదనపు భవన నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తయిందని మిగిలిన పనులు కూడా వేగవంతంగా పూర్తయ్యేందుకు నిధులు విడుదల చేసి సహకరించాలని కోరారు.దామరచర్ల మండల పరిసరాలలో గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని అన్నారు.మిర్యాలగూడ ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్స్ ఉన్న పారిశ్రామిక నియోజకవర్గంలోని పట్టణానికి, పరిశ్రమలకు వేరు వేరుగా కరెంట్ సప్లై చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ పరిసరాలలో అత్యధికంగా గిరిజన తండాలు ఉన్నాయని వారందరికీ ప్రత్యేక ఇండ్లను మంజూరు చేసి వారికి అండగా ఉండాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులోని పొలాలకు నీరు అందక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, పంట చేతికి రాలేదని ఏప్రిల్ 15 వరకు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరారు.దామరచర్ల, అడవీదేవులపల్లి మండలాల పరిసరాలలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న రైతులకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చారు. ఇప్పటివరకు మళ్లీ వారిని ఎవరు పట్టించుకోలేదని అక్కడే వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న రైతులకు భూమాత ప్రాజెక్ట్ ద్వారా పట్టాలు అందజేయాలని కోరారు.దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిసరాల్లో నదులు ఉన్నప్పటికీ అక్కడి ప్రజలు త్రాగు నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య మరింత అధికం అయ్యేలా ఉంది వారికి త్రాగు నీటిని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు.మిర్యాలగూడ పట్టణంలోని రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా ఎస్డిఎఫ్ ఫండ్స్ మంజూరు చేయాలని కోరారు.అంతేకాదు దామరచర్ల వాడపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ప్రసిద్ధి దేవాలయాలు ఉన్నాయని రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు ఆ దేవాలయాలను సందర్శించుకునేదుకు వస్తుంటారు దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన 4 ఎత్తిపోతల పథకాలు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ఆర్ అండ్ బి లింక్ రోడ్స్ ఏర్పాటు చేయడంతో పాటు మంజూరయిన నాలుగు నూతన ఫ్లైఓవర్స్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించాలని కోరారు.అలాగే వాడపల్లి , గణేష్ పాడ్ ల మధ్య బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లు లు , భూములు, కోల్పోయిన గ్రామస్థులకు, రైతులకు ఆర్ అండ్ ఆర్ బాధితులకు త్వరగా ఉద్యోగాల పత్రాలు అందజేయాలని కోరారు.

## ఆయిల్ పామ్ సాగు పెంపుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.



వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) మార్చి 18 మంగళవారం రోజున జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సకాలంలో ఆయిల్ పామ్ సాగు వివరాలపై రివ్యూ తీసుకున్నారు. రానున్న 25-26 సంవత్సరంలో మన జిల్లాలో 3500, ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ సాగుకోసం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. రానున్న 3 మాసాలలో ప్రతి వ్యవసాయ అధికారి తమ మండల గ్రామాల పరిధిలో ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో 50, ఎకరాల్లో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసుకొవాలని అన్నారు. జిల్లాలో పెద్ద రైతులను ముందుగా గుర్తించి ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ, వారిలో ఉన్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ కు డైవర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్ కు డీడీ లు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ సాగు నీరు అందని రైతులను గుర్తించి రైతులను ఆయిల్ పామ్ సాగుకు డైవర్ట్ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, లోహియా కంపెనీ సాంకేతిక సలహాదారులు డాక్టర్ రంగనాయకులు, టెక్నికల్ అడ్వైజర్, ఉద్యాన అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బీసీ బిల్లు చట్టం చట్ట రూపం

## దాల్చినందుకు హర్షం వ్యక్తం చేసిన బీసీ నాయకులు

### - బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ

### - బీసీ సంక్షేమ సంఘం తాలూకా కమిటీ

కల్వకుర్తి మార్చ్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ మరియు బీసీ సంక్షేమ సంఘం కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు గొడుగు బాల్ చందర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగాలపరంగా అవకాశాలు కోల్పోతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలలో కల్పించడానికి రూపొందించిన బిల్లును తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టడం ఆ బిల్లుకు భారతీయ రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ సిపిఐ పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలపడం జరిగింది. ఈ బిల్లును స్వాగతిస్తూ చొరవ తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అదేవిధంగా కేవలం బిల్లు తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఆర్డినెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది , ఇంతకుముందుకు తమిళనాడు రాష్ట్రంలో ఏ విధంగా అయితే 50% నుంచి రిజర్వేషన్లు ఇస్తున్నారు దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తో కలిపి 60 శాతం ఉన్నది కాబట్టి ఇప్పుడు బీసీ బిల్లుకు ఎలాంటి అడ్డంకులు ఉండవని స్పష్టంగా తెలుస్తుంది.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా 70 ఏళ్ల చరిత్రలో బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటు తనం తెలంగాణలో కనబడుతుంది కాబట్టి తమిళనాడులో మాదిరిగా బీసీ బిల్లును షెడ్యూల్ 9 లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ సందర్భంగా బీసీ బిల్లు పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదం పొందేలా చేసిన బిఆర్ఎస్ బిజెపి సిపిఐ ఎంఐఎం పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాల్ ముఖ్య సలహాదారులు సదానందం గౌడ్ కానుగుల జంగయ్య, రమేష్ బాబు, ఎముక వెంకటేష్,కావలి మల్లేష్, భాస్కర్ పాల్గొన్నారు.



## నూతన విద్యుత్ నియం త్రిక ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 18సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో వడ్డేలింగాపూర్ సెక్షన్ విద్యుత్ ఏ.ఈ. రాజేశం ఆధ్వర్యంలో రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్ 25 కే.వీ.ఏ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి, లైన్ మెన్ లక్ష్మణ్, అన్ మ్యాన్ తిరుపతి, ప్రజా ప్రతినిధులు జక్కుల చంద్రశేఖర్, గుర్రం మహేందర్, యాచామనేని మహేశ్వర్ రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యార్థులు అడవిలో ఉన్న

## జంతువులని చూడగానే గుర్తించే మేధస్సు ఉండాలి

### ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 18

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లో ఉన్న ట్రినిటీ హై స్కూల్ కిడ్స్ జోన్ చిన్నపిల్లలకు జంగిల్ సఫారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ కిడ్స్ జోన్ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు అడవిలో ఉన్న జంతువుల పేర్లను జంతువులు చూడగానే గుర్తించగలిగే మేధస్సు ఉంటుందని అడవిలో ఉన్న వివిధ రకాల వృక్షాల ఉపయోగాలు పిల్లలకు తెలియజేశారు.అలాగే ప్రకృతి కాపాడాలని నీరుని వృధా చేయవద్దని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు, కిడ్స్ జోన్ ఇంచార్జ్ లోవ కుమారి, స్వరూప, సుమలత, భార్గవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## అర్హులైన నూతన ఓటర్ల నామోదు, ఓటరు కాని వారిని గుర్తించడంలో రాజకీయ పార్టీలు సహకరించాలి

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ మార్చి 18:-( వార్త మిర్రర్) ఓటర్ జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా చేర్పులు మార్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆన్ లైన్లో రోజు వారీగా ఓటర్ నమోదు అవుతున్న ఫామ్ 6, 7, 8ల పరిష్కారం, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై మంగళవారం సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిదంగా అభ్యంతరాలు, ఓటర్ కాని విషయాలు, చురునామా మార్పు, బదిలీలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం నిరంతరం కల్పించిందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియకే కాకుండా ఓటర్ జాబితా తయారీ, ప్రక్షాళనలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. నాయకుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. మిర్యాలగూడ, దామరచర్ల, మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్లాల్, సురేష్, పుష్పలత, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, జెఎ ఫణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, పందిరి అనిత, పాతురి శరత్, బిఆర్ఎస్ నాయకులు డి. రవినాయక్, సీపీఎమ్ జిల్లా కమిటీ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, శ్రీనునాయక్, తెలంగాణ జన సమితి నాయకులు సత్యప్రకాష్ నాయుడు, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్, బిఎస్పీ పట్టణ అధ్యక్షుడు దినేష్ లు పాల్గొన్నారు.



## అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదంతో న్యాయవాదుల సంబరాలు

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి,వార్తా మిర్రర్,మార్చి 18: మల్కాజ్గిరి బార్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో బీసీ బిల్లును అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు బిసి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి,వారి క్యాబినెట్ మంత్రులు,మిగతా అన్ని పార్టీల ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.70 సంవత్సరాలు నుంచి అన్యాయం జరుగుతుంది కాబట్టి 42 శాతం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాలలో ప్రాతినిధ్యం కల్పిస్తామని దీనికోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని కేంద్ర ప్రభుత్వంతో కూడా అమలు చేయించడానికి బాధ్యత వహిస్తామని చెప్పడం చాలా సంతోషం అని వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి రాష్ట్ర ప్రతినిధులు మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ బాధ్యత తీసుకొని అన్ని పార్టీలను ఒప్పించి అసెంబ్లీలో లాగే పార్లమెంటులో కూడా అమలు చేయించాల్సిందిగా న్యాయవాదులు కోరారు.బీసీ బిల్లు అంటే ఇది ఎవరికి వ్యతిరేకం కాదు ఇది బీసీల న్యాయమైన, ధర్మమైన వాటా అని న్యాయవాదులు అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ శ్రీకాంత్,ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పొన్నం దేవరాజ్ గౌడ్, తురక రత్నయ్య,కె. వాసు,స్వాతి, సునీత రాజు,బుడంపల్లి సుధీర్ బాబు,మన్మోహన్ యాదవ్,జాహ్నవి,దుర్గ సీనియర్, జూనియర్ అడ్వకేట్లు,మహిళా అడ్వకేట్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మహిళలకు 33% రిజర్వేషన్లు ఇంకా ఎప్పుడు

మిర్యాలగూడ మార్చి 18:-( వార్త మిర్రర్) మహిళలకు చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్ ఎప్పుడు కల్పిస్తారని మిర్యాలగూడ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఒన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ, టూ టౌన్ కార్యదర్శి పాదూరి గోవర్ధన ప్రశ్నించారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళల సమస్యలపై సర్వే, సభ్యత్వ కార్యక్రమం 34 వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు వాగ్దానాలు చేయడం తప్ప అమలులో వెనుకబడి పోయారని ఆరోపించారు. మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే ఐద్వా లో సభ్యులుగా చేరాలని కోరారు. కార్యక్రమంలో ఉదయలక్ష్మి, దుర్గ, లత, సౌభాగ్యం, జ్యోతి, లత పాల్గొన్నారు.



## ఆస్తుపన్ను చెల్లించని షాపులను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు

మిర్యాలగూడ మార్చి 18:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను వసూలుకు వెళ్లిచెల్లించని దుకాణాలను అధికారులు, సిబ్బంది పోలీసు బందోబస్తు మధ్య మంగళవారం సీజ్ చేశారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద బి. సైదానాయక్ దుకాణదారుడు సుమారు రు. 2.90లక్షలు రెండు సంవత్సరాలుగా బకాయి ఉండగా రెడ్ నోటీస్ పది రోజుల క్రితం ఇవ్వగా చెల్లించక పోవడంతో తాళలు వేసేందుకు యత్నించగా వాగ్వాదానికి దిగారు. చెల్లించక పోవడంతో సీలు వేశారు. అదేవిధంగా సాగర్ రోడ్డులోని టాప్ షాప్ యజమాని రెండు సంవత్సరాలుగా రూ. 2,29,860లు బకాయి ఉండగా సీలు వేశారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని దుకాణ సముదాయంలో 6దుకాణాలు రూ.6,60,465లు బకాయి ఉండగా సీలు వేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక వ్యూహాలతోనే సమాజం పురోభివృద్ధి చెందుతుంది

### గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం

మిర్యాలగూడ , మార్చి 18:-( వార్త మిర్రర్) అర్థశాస్త్రం కేవలం శాస్త్రం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంతో సంబంధం కలిగి ఉందని, మనం కేవలం విద్యతో కాకుండా, ఆర్థిక వ్యూహాలతో, ఆర్థిక దృష్టితో, సమాజాన్ని మరింత ముందుకు నడిపించాలని గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం పేర్కొన్నారు. కెఎన్ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన రెండురోజుల జరుగుతున్న జాతీయ సదస్సు చివరిరోజు మంగళవారం ప్రిన్సిపల్ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సేమినార్ ద్వారా మనం ఆర్థిక దృష్టితో కొత్త దారులను, సూత్రాలను, ఆలోచనల్ని సమర్థవంతంగా ఆవిష్కరించగలిగామని, ప్రారంభంలో ఆర్థిక సూత్రాలపై వివిధ అంశాలను, సవాళ్లను, ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై లోతైన చర్చలు జరిపామని, మనం చేసిన అధ్యయనం, అన్వేషణ, మరియు చర్చలు మనకు కొత్త జ్ఞానం, అవగాహన ఇచ్చాయని తెలియజేసారు. నేడు పొందిన విజ్ఞానం, నూతన ఆలోచనలను రేకెత్తించి, వాటిని అనుసరించగలిగితే మన జీవితాలకు, సమాజానికి, ఆర్థిక రంగానికి ఎంతో ప్రయోజనకరంగా మార్చుకోగలమని బాధ్యత మనపై ఉందని ప్రొఫెసర్ అన్నాసాగర్ సూచించారు.సదస్సు ఒక మంచి పరిణామంతో ముగిసింది. పలు అధ్యయనాల ద్వారా, దృఢమైన ఆర్థిక విధానాలు మరియు వాటి ప్రభావం ప్రజలపై ఎలా ఉంటుందో, అత్యంత సమయోచిత మరియు వ్యూహాత్మక ఆర్థిక చర్చలు సాగాయి. సదస్సులో



భాగస్వామ్యం చేసిన ప్రతిభావంతులైన వ్యక్తులు, మరియు వారి పరిశోధనలు, దేశవ్యాప్తంగా ఆర్థిక వ్యూహాలకు నూతన దిశలను సూచించారు.ముగింపు సమావేశంలో అనేకమంది వక్తలు, విద్యార్థులు అర్థశాస్త్రంపై పత్రసమర్పణ చేసారు. రెండురోజుల భోజన సదుపాయాన్ని కలిగించిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్, సెమినార్ కిట్ దాతలైన రాపోలు భాస్కర్ కు సెమినార్ సమవయకర్త డా. నరేష్ ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంక్ లో పడి వ్యక్తి మృతి



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 18

మద్యం మత్తులో ప్రమాదవశాత్తు సెప్టింగ్ ట్యాంక్ లో జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో సోమవారం జరిగింది. రాయికల్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అయినటువంటి సిలివేరి కిరణ్ కుమార్, వ/ ప్రేమ్ కుమార్ 54-సంవత్సరాలు, పద్మశాలి రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ కు చెందిన వ్యక్తి. అతడు మద్యము తాగిన మైకంలో ప్రమాదవశాత్తు కాలుజారి సెప్టిక్ ట్యా%శీ%క్ లో పడి మృతి చెందాడు. మృతుడి భార్య సిలివేరి నిర్మల పిర్యాదు పై కేసునమోదు చేయనైనది అని రాయికల్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపారు.



## నాగులకుంటను సుందరీ కరణం చేయాలి...

## మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు..అవ్వారి రామేశ్వరి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 18

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని నాగులకుంట ను సుందరీ కరణం చేసి కుంట చుట్టు కంప చెట్లను తొలగించి కుంటలోకి మురికినీలు రాకుండా కాలువ ద్వారా మళ్లించి వర్షం నీటితో చుట్టూ పచ్చని చెట్లతో కుంట చుట్టు ఉదయాన్నే వాకింగ్ చేసుకునే విధంగా సిసి రోడ్డు వేయాలని చౌటుప్పల మున్సిపాలిటీలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడడం జరిగింది.పోరుబాట కార్యక్రమంలో భాగంగా 14. 4.5.6.15.16 వార్డులను తంగడపల్లి గ్రామంలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మున్సిపల్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, భావనలపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి,ఎండి రేష్మ,బొడ్డు రాజు, తూర్పునూరు మల్లేశం, ఎండి జానీ, తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలో కన్జుమర్ రైట్స్ ఆర్గనైజేషన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 18 ....సామాజిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ప్రముఖ సంఘసేవకులు, టెంపుల్ కమిటీ ప్రతినిధి వంజరి ముత్తయ్య, టీఆర్ఎస్ సీనియ ర్ నాయకులు, కన్జుమర్ రైట్స్ ఆర్గనైజేషన్ గ్రేటర్ కార్యదర్శి మధుబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రతి సంవత్స రం మాదిరిగానే తార్నాక డివిజన్లో రద్దీగా ఉండే కూడళ్లలో చలివేంద్రాన్ని మధుబాబు ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో బాటాసారులు మంచినీరు లేకపోవడంతో ఎంతో ఇబ్బందులకు గురౌతుంటారని వారిని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్య క్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీరాం శివకుమార్, టీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ స్వామి, కృష్ణమూర్తి, శంకర్, యుగెందర్, జంపాల సత్య, కుమూర్, వినోధ్ పాటు పలువురు పాల్గొన్నారు.



## చలివేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి-ఓయూ ఇన్స్ పెక్టర్ రాజేందర్ నాయక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 18 ....వేసవి కాలంలో ఏర్పాటు చేసే చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరం అని,వాటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఓయూ ఇన్సిపెక్టర్ రాజేందర్ అన్నారు. మంగళవారం సోషల్ ఆక్టివిస్టు. సిఆర్డిఓ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ, టీఆర్ఎస్ నాయకులు పి. మధుబాబు ఆధ్వర్యంలో తార్నాకలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఓయూ ఇన్సిపెక్టర్ రాజేందర్ ఎ ప్రారంభించారు. అందరికి చల్లని నీటిని ఆయన బాటసారులకు పంపిణి చేశారు. వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చాలనే ఈ లాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయం అని నిర్వాహకులు మధుబాబును ప్రత్యేకంగా ఇన్స్పెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్(సిఆర్ఓ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు, సభ్యులు టి. రమేష్బాబు, టిజెఎసి గ్రేటర్ హైదరాబాద్ చైర్మెన్ శ్రీరామ్ శివకుమార్, సత్యనారాయణ, వినోద్, శివ తదితరులున్నారు.



## సికింద్రాబాద్ సర్కిల్ నూతనంగా ఎస్ ఈ గా విచ్చేసిన ఆశలత కలిసిన సికింద్రాబాద్ కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 18... జిహెచ్ఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ కాంట్రాక్టర్స్ గండికోట ఆనంద్,రమేష్ శివరాత్రి శ్రీనివాస్ అసోసియేషన్ అధ్యక్షులు గండికోట ఆనందకుమార్. జనరల్ సెక్రెటరీ దుర్గా వెంకటేష్. కోశాధికారి గండికోట నరసింహ. ఉపాధ్యక్షులు మూధవత్ రాజు. కుంచపు వెంకన్న. ఏ శేఖర్. క్రాంతి. సుధాకర్. ఇరయ్య. చేవెళ్ల రమేష్ తదితరులు నూతన ఎస్ ఈ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆశాలత ను వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## లాలాపేట్ లో ఘనంగా ప్రభుత్వ ప్లీడర్ అడ్వకేట్ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 18... కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ ప్లీడర్ అడ్వకేట్ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు లాలాపేట్ లో ఘనంగా నాయకులు కార్యకర్తలు మధ్యన జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛనందించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ శివకుమార్, ప్రవీణ్ లాల్, ప్రసాద్, అన్వర్ పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి, స్పీకర్ లకు సగర సంఘం నాయకుల ధన్యవాదాలు

## న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని ముఖ్యమంత్రికి రాష్ట్ర కమిటీ వినతి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్య, ఉద్యోగ రంగంలో 42 శాతం బిసి లకు రిజర్వేషన్ లు కల్పిస్తూ అసెంబ్లీ లో బిల్లును ప్రవేశపెట్టి తీర్మానం ఆమోదించడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మరియు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని కలిసి రాష్ట్ర సగర సంఘం సన్మానం చేసి అభినందిస్తూ ధన్యవాదాలు, తెలియజేసింది.సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర లు మంగళవారం అసెంబ్లీ లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిసి సంఘం నాయకులు,బిసి కుల సంఘాల నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి బిసి బిల్లు పై ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సాగర లు ముఖ్యమంత్రికి సగరుల జీవనస్థితిగతులపై వివరిస్తూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.గత నెల 25వ తేదీన పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను వివరించిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయారు. ముఖ్యమంత్రి అందుకు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మీకు రిప్లై వస్తుందని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.